# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 343 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 20 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## తిరుమల శ్రీవాణి తరహా యాదగిరిగుట్టలో గరుడ టిక్కెట్

**యాదగిరిగుట్ట, జులై 19 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట వెళ్లే భక్తులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. భక్తులు త్వరగా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా యాదగిరి గుట్టలో గరుడ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు త్వరగా స్వామి వారిని దర్శనం చేసుకోవడం కోసం గరుడ టికెట్ ను తీసుకొస్తామని.. ఈ టికెట్ ధర రూ.5 వేలు ఉంటుందని తెలిపారు.



### నగరంలోని కాలుష్యకారక

# పరిశ్రమల తరలింపు

### ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే

### ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి

**హైదరాబాద్, జులై 19 (ప్రభాత ఉదయం)**

ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌ సింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం పక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు. సామాన్యులు ..మిగతా 2లో

## ఇది కేవలం డేటా కాదు..

# ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్



### సీఎం రేవంత్ రెడ్డితో స్వతంత్ర నిపుణుల కమిటీ భేటీ

### ఇది కేవలం డేటా కాదు..


### ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్

### మా నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చి మాట ప్రకారం

### రాష్ట్రంలో కులగణన సర్వే విజయవంతంగా నిర్వహించాం: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జులై 19 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ- ఎంసీహెచ్ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ-.. కొత్త పాలసీలతో పాటు- ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో ..మిగతా 2లో



# పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

**గద్వాల జిల్లా ప్రతినిధి, జులై 19 (ప్రభాత ఉదయం)**

కర్ణాటక జలాశయాల నుంచి కృష్ణానదిలోకి భారీగా వద్ద ప్రవాహం వస్తుండటంతో జూరాల వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శనివారం సాయంత్రానికి జూరాల జలాశయానికి 1,14,000 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు అధికారులు జూరాల జలాశయం నుంచి 23 గేట్లు ఎత్తి దిగువకు విడదల చేయడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ శ్రీశైలం వైపుకు పరుగులు తీస్తున్నది. ఎగువ ప్రాంతాల కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి ప్రాజెక్టుకు 1,00,937 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండటంతో డ్యాం నుంచి 90,100 క్యూసెక్కుల నీటిని కృష్ణానదిలోకి విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 129.72 టీఎంసీలకు గాను 104.02 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఆల్మట్టి నుంచి 90,100 క్యూసెక్కులు నదిలోకి విడుదల చేస్తున్నారు. దీంతో నారాయణపూర్ ప్రాజెక్టులోకి 94,993 వరద నీరు వచ్చి చేరుతోంది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 84,750 క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ డ్యాం 37.65 టీఎంసీల సామర్థ్యాన్నికి ఉన్న ప్రస్తుతం 33.64 టీఎంసీల నీరు నిల్వ ఉంది. శనివారం సాయంత్రం కర్ణాటక జలాశయాల నుంచి జూరాలకు 1.25 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో ప్రాజెక్టు 23 గేట్లు ఎత్తి 89,378 క్యూసెక్కులను నదిలోకి వదిలారు. అలాగే పవర్‌హౌస్‌కు 28,505 క్యూ సెక్కులను వినియోగి స్తున్నారు. ఎడమ కాల్వకు 1,030,, కుడి కాల్వకు 600, సమాంతర కాలువకు 700, నెట్టెంపాడు లిఫ్టులు 750, కోయిల్‌సాగర్ లిఫ్టుకు 315 క్యూసెక్కులు చొప్పున నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు నుంచి మొత్తంగా 1,21,994 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది. ప్రస్తుతం జూరాలలో 9.657 టీఎం సీలకు గాను 7.278 టీఎం సీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.



## హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్

# ప్రమాణస్వీకారం

**హైదరాబాద్, జులై 19 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌లుగా ఇప్పటి వరకు ఆరుగురు పనిచేశారు. త్రిపుర హైకోర్టు నుంచి ..మిగతా 2లో

# 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్

### 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

### శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు

### వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ

### పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి



**హనుమకొండ, జూలై 19 (ప్రభాత ఉదయం)**

ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు ..మిగతా 2లో



## అపోలోలో హైకోర్టు న్యాయమూర్తికి

# సీఎం పరామర్శ

**హైదరాబాద్, జులై 19 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

# ఇది కేవలం డేటా కాదు..
# ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ- ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి,



ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపితమైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది.రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.



## విద్యతో ఏదైనా సాధ్యం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19 (ప్రభాత ఉదయం)విద్య ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని, విద్యే అన్నింటికంటే పెద్ద ఆస్తి అని, విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలో క్రమశిక్షణతో మెలిగి విద్యాభ్యాసం పూర్తి చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను గద్వాల ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను గద్వాల ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్క విద్యార్థి చదువుతూనే ఏదైనా సాధించగలరని, చదువు వల్ల మనకు జ్ఞానం పెరుగుతుంది అని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకునే విధంగా తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలలకు పంపించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత మైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అదే విధంగా అత్యున్నత విద్యకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గద్వాల లోని గురుకుల పాఠశాలలు, ఇంటర్ , డిగ్రీ, పీజీ పాలిటెక్నిక్, మెడికల్ నర్సింగ్ కాలేజీలను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇతర ప్రాంతాలకు వెళ్లే చదువుకునే పరిస్థితి లేకుండా గద్వాల చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలి అని కోరారు. హెల్పింగ్ హాండ్స్ వారు గద్వాల తాలూకాలోని పదో తరగతి విద్యార్థులకు లాంగ్వేజ్ మెటీరియల్ తయారుచేసి విద్యార్థులకు అందజేయడం అభినందనీయం అని అన్నారు. అలాగే విద్యార్థులు ఈ మెటీరియల్ ను ఉపయోగించుకుని జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నం సింహా రెడ్డి మాట్లాడుతూ...నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రచురించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాదన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు రత్నం సింహా రెడ్డి దంపతులు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు వెంకట నర్సయ్య, డీసీసీబి సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్ , రామకృష్ణ శెట్టి, రిజ్వాన్ బంగి సుదర్శన్, నాగులు యాదవ్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్ , రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణ సార్, నాయకులు గోవిందు కురుమన్న ధర్మ నాయుడు గంట రమేష్, అన్వర్ , మోబిన్, సంగాల నర్సింహులు రామాంజనేయులు నాగేంద్ర యాదవ్, లక్ష్మన్న, నాగశంకర్ ,మధు, శంకర్, మోహన్ యాదవ్, వీరేష్, జిల్లా విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్

**మొదటి పేజీ తరువాయి...**

వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు. మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

**మొదటి పేజీ తరువాయి...**

మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

**ఇదికాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం**

**రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం**

హైదరాబాద్, జులై 19 (ప్రభాత ఉదయం)

పదేళ్లు నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్టానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.


## హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

**మొదటి పేజీ తరువాయి...**

బదిలీపై వచ్చిన జస్టిస్ ఏకే సింగ్ ఏడో చీఫ్ జస్టిస్. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి హైకోర్టు న్యాయమూర్తులు, శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా, హైకోర్టులో మొత్తం జడ్జీల సంఖ్య 42 కాగా ప్రస్తుతం 26 మంది పనిచేస్తున్నారు. ఇద్దరు జడ్జీల బదిలీ.. ఒకరి చేరికతో ఆ సంఖ్య 25కు తగ్గింది. న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ ఏకే సింగ్ 1965 జూలై 7న డాక్టర్ రాంగోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు జన్మించారు. ఆయన తల్లివైపు కుటుంబానికి చెందిన తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు ఆరో ప్రధాన న్యాయమూర్తిగా, మరో తాత జస్టిస్ శంభుప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందిన ఏకే సింగ్ 1990లో ఉమ్మడి పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో, 2001 నుంచి 2012 వరకు జార□ండ్ హైకోర్టులో న్యాయవాదిగా పలు కీలక కేసులు వాదించారు. 2012లో జార□ండ్ హైకోర్టు అదనపు న్యాయయమూర్తిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2022లో జార□ండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా సేవలు అందించారు. 2023లో త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. తాజాగా తెలంగాణ హైకోర్టు సీజేగా బదిలీపై వచ్చారు.

# పండగల ఇందిరా మహిళ శక్తి సంబరాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19 (ప్రభాత ఉదయం)ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం గట్టు మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందన్నారు. గట్టు మండల అభివృద్ధి కోసం 780 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గట్టు మండలం గతం కంటే అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతుందని, మండలం వ్యవసాయంపై ఆధారపడినందును వ్యవసాయానికి అవసరమైన ఇరిగేషన్ నీటి కాలువలు, త్రాగునీటి సదుపాయంతో పాటు రోడ్ల నిర్మాణం, విద్యాభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయడం జరుగుతుందని ఎవరు కూడా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్లాంట్ లు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులకు యజమానులుగా చేస్తుందని అన్నారు. గోనుపాడు,



అలంపూర్ లలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా గట్టు మండలానికి 1,700 రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు పనులను వేగవంతం చేసి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. అంతేగాక 2,030 కోట్ల రూపాయల రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరిగిందని, ఏప్రిల్ మాసం నుండి సెప్టెంబర్ మాసం వరకు ఐదు కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం చర్య చేపట్టినందున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 10 లక్షలను బీమా పథకం క్రింద వారి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మహిళలు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి చదివించాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించాలని కోరారు. గట్టు మండలంలో ప్రస్తుతం 50 శాతం అక్షరాస్యత ఉందని, రాబోవు రోజులలో ఆడపిల్లలను బాగా చదివించి అక్షరాస్యతను 100 శాతానికి పెంచాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం గట్టు మండల అభివృద్ధికి కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిధులతో గట్టు మండలంలో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధితో పాటు అక్షరాస్యతను పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ. 7.25 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు, రూ. 47.96 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, సెర్ప్ డైరెక్టర్ జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాబుల్ రెడ్డి నగర్‌లో అధ్వాన్నంగా రోడ్లు






బాబుల్ రెడ్డి నగర్‌లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు

### మైలార్ దేవుపల్లి డివిజన్ మొత్తం ఇదే పరిస్థితి

బుద్వేల్, జూలై 19(ప్రభాత ఉదయం): మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో ఆదివారం బోనాల పండుగ ఉంది. చాలా బస్తీ లలో రోడ్లు అద్వానంగా తయారయ్యాయి . మ్యాన్ హెూల్ లు ఓపెన్ గా ఉన్నాయి. బోనాల పండుగ ఉన్నా వీధి దీపాలు వెలగడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు రాజేంద్రనగర్ సర్కిల్‌లో బోనాల వేడుకలు



కాటేదాన్ వెంకటేశ్వర కాలనీ లో బోనాలకు అమ్మ వారి దేవాలయాన్ని ముస్తాబు చేస్తున్న భక్తులు



దేవాలయం వద్ద సమ్మెట జైపాల్, యాదిరెడ్డి తదితరులు



రాజేంద్రనగర్‌లో కొలువు దీరిన అమ్మవారు

రాజేంద్రనగర్ శ్రీ మాత పోచమ్మ ఆలయం






రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో

బుద్వేల్, జూలై19 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో ఈ నెల 20న బోనాల ఉత్సవాలు నిర్వహించడానికి భక్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అమ్మవారి ఆలయాలను అం దంగా ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం నుంచే బోనాల వేడుకలు ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ ఆలయ కమిటీ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజేంద్రనగర్, హనుమాన్ నగర్, అంబేద్కర్ నగర్ , మాణిక్యమ్మ కాలనీ, ఇంద్రారెడ్డినగర్, గాంధీనగర్, బుద్వేల్, భాగవతీగూడ, సాయి క్రిష్ణ కాలనీ, శ్రీ శివసాయి కాలనీ, శ్రీ క్రిష్ణ కాలనీ, బృందావన్ కాలనీ, ప్రేమావతిపేట్, శివరాంపల్లి, హైదర్ గూడ, అత్తాపూర్. నేతాజీనగర్, వెంకటేశ్వర కాలనీ, బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలలో బోనాల వేడుకలను నిర్వహిం చడానికి భక్తులు అన్ని విధాల ఏర్పాట్లను పూర్తి చేశారు.

**బోనాల ఉత్సవాల సందర్భంగా గట్టి బందోబస్తు :**

రాజేంద్రనగర్ సర్కిల్ లో బోనాల ఉత్సవాల సందర్భంగా డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఆదేశాలతో ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్, మైలార్ దేవుపల్లి, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ లు క్యాస్ట్రో, నరేందర్, నాగేశ్వర్ రావు లు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన నాయకులు :**

బోనాల పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలకు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, పి.అర్చన జయప్రకాశ్, మోంద్ర సంగీత గౌరీశంకర్ లతో పాటు వివిధ పార్టీల నాయకులు టి.ప్రేందాస్ గౌడ్, వై.శ్రీధర్, ఎస్.జైపాల్, యాదిరెడ్డి, దుంబాల ఉమారెడ్డి, కోరని బాల్ రాజ్, కోరని శ్యామ్ తదితరులు బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు.



విత్తన కంపెనీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న ఐ ఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం

## రెండు విత్తన కంపెనీలతో మెటీరియల్ ట్రాన్స్‌ఫర్ ఒప్పందం చేసుకున్న ఐఐఆర్ఆర్

బుద్వేల్, జూలై19(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లో గల భారత జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) శనివారం కావేరి సీడ్ కంపెనీ, ఎల్దారోడో అగ్రిటెక్ లిమిటెడ్ విత్తన సంస్థలతో మెటిరియల్ ట్రాన్స్ఫర్ ఒప్పందం కుదుర్చుకుంది. వివిధ చీడపీడలను తట్టుకునే జన్యువులతో కూర్పు చేసిన విశిష్ట బ్రీడింగ్ లైన్లను ఈ సంస్థలతో కలసి పంచుకోవడానికి అవగాహన ఒప్పం దంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, డాక్టర్ ఎస్పీ సాయి ప్రసాద్, డాక్టర్ సి.కన్నన్, డాక్టర్ జ్యోతి భద్రి, డి.కళ్యాణి కులకర్ణి లు పాల్గొన్నారు.



కాలువలోకి వరద నీరు వెళ్లేలా పనులు చేయిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## లో తట్టు ప్రాంతాలలో నీరు నిల్వకుండ జాగ్రత్తలు తీసుకున్న అధికారులు

బుద్వేల్, జూలై19(ప్రభాత ఉదయం): శుక్రవారం కురిసిన వర్షానికి జలమయమైన రోడ్లు, బసీ లలో శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ పర్యటించి సహయక చర్యలు చేపట్టారు. డీఆర్ఎఫ్ బృందం సిబ్బంది తో పాటు రాజేంద్రనగర్ సర్కిల్ పారశుధ్య విభాగం సిబ్బంది తో నీరు నిలచి ఉన్న ప్రాంతాలలో పర్యటించి వరద నీరు కాలువ ల ద్వారా వెళ్లేలా చేశారు.

**అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి :**

వర్షాలు పడుతుండటంతో పాటు బోనాల ఉత్సవాలు ఉన్న నేపథ్యంలో అన్ని విభాగాల అదికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె రవి కుమార్ తెలిపారు. ఇదే విషయమై తన కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు అందజేశారు. వర్షాలకు ఎక్కడ ప్రజలు ఇబ్బందులు పడకుండ చూసుకోవాలన్నారు. బోనాలకు పారిశుధ్యం, నీరు, విద్యుత్ దీపాలు. రహదారులు లాంటి అన్ని సమస్యలు తీర్చేలా సిబ్బంది పనిచేయాలన్నారు.



## ఘనంగా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(ప్రభాత ఉదయం) జోగుళాంబ గద్వాల జిల్లా మాజీ డీసిసి అధ్యక్షులు,సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఆయన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పటేల్ ప్రభాకర్ రెడ్డిని ప్రముఖ సామాజిక వేత చుక్క సుదర్శన్, జర్నలిస్ట్ మహబూబ్ లు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకోవడం జరిగిందన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(ప్రభాత ఉదయం) విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఎదగాలని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి అన్నారు. శనివారం కేటిదొడ్డి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధా రెడ్డి, బీజేపీ నాయకులు సందర్శించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతోందా అని ఆరా తీశారు. హాస్టల్, పాఠశాల ఆవరణల్లో పరిశుభ్రతను పరిశీలించారు. ఇటీవల కేజీబీవీ భవనంపై ప్రమాదవశాత్తు కిందపడి సాయి శృతి అనే విద్యార్థినికి గాయలు కాగ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ సంఘటనపై స్పందించిన ఆమె విద్యార్థినీలకు ఆత్మవిశ్వాసం పెంపొందించచడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీకే స్నిగ్ధారెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివించాలని కోరుకుంటారని తెలిపారు. వారికి తగినట్లు విద్యార్థినిలు చదువును ఇష్టంతో చదవాలని సూచించారు అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని వివరించారు. అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతున్నారని వారిని ఆదర్శంగా తీసుకుంటే మీరు కూడా వారి లాగానే ముందుంటారని తెలిపారు. హెూం సిక్ అనేది కొద్ది రోజులు ఉంటుందని నేను కూడా హాస్టల్లో కొంత అనుభవించానని తెలిపారు. అయితే మనలాగే అందరూ ఇక్కడే ఉంటారు కాబట్టి వాళ్లందర్నీ చూస్తూ మన భయాన్ని పోగొట్టుకొని మన లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోవాలని విద్యార్థినీలకు సూచించారు. కాలం ఎంతో విలువైనదని, విద్యార్థులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉ న్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించే ఆత్మస్థైర్యం అందరిలోనూ ఉ ంటుందన్నారు. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలని, తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దేవదాస్, కేటి దొడ్డి మండల అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి, భగత్ రెడ్డి, నాయకులు గాంజసాయి, నాగమల్లయ్య, రంగ స్వామి తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలి





గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19 (ప్రభాత ఉదయం) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి సూచించారు. శనివారం బీజేపీ అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో గద్వాలలోని డీకే బంగ్లాలో జిల్లా స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బీజేపీ సిద్ధాంతాలు, మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఈనెల 21, 22, 23 తేదీలలో అన్నీ మండలాలలో స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. ఈనెల 25, 26 తేదీలలో అన్ని పోలింగ్ బూత్ కమిటీలు పూర్తిచేయాలని ఆ పోలింగ్ బూత్ లలో మీటింగ్ ఏర్పాటు చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయాలని అన్నారు. ఈనెల 29 ,30 తేదీలలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాలు, డోర్ స్టిక్కర్లు ద్వారా డోర్ కు అతికించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఆగస్టు నెల 1,2,3,4,5 తేదీలలో అన్నీ మండలాలలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలపై బైక్ ర్యాలీ చేపట్టి, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. ఆగస్టు 9 ,10 తేదీలలో ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ అన్ని మోర్చాలు 24 గంటలు ఒక మండలంలో ఉండి స్థానిక సమస్యల పై అక్కడ ఉన్న విద్యావంతులతో చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో త్వరలో జగనన్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ఎక్కువ స్థానాలలో విజయకేతనం ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. గత పార్లమెంట్ ఎన్నికలలో జిల్లాలో 13 మండలాలలో పది మండలాలు బిజెపి పార్టీకి 15 వేల మెజార్టీ వచ్చిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో జడ్పీ చైర్మన్ పీఠం బీజేపీ పార్టీ కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దేవదాస్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, కేటిదొడ్డి మండలాధ్యక్షుడు శ్రీపాద రెడ్డి నాయకులు మిర్జాపురం రామచంద్రరెడ్డి, అనిమిరెడ్డి, బీంరెడ్డి, తదితరులు ఉన్నారు.



## డివైడర్‌కు ఢీకొని కారు బోల్తా ఒకరు మృతి ముగ్గురికి గాయాలు

(ప్రభాత ఉదయం) కొత్తకోట: కొత్తకోట మండలం కడుకుంట్ల గ్రామ స్టేజ్ సమీపంలో గల నేషనల్ హైవే పై డివైడర్ కు కారు ఢీకొని ఒకరు మృతి చెందగా ముగ్గురికి స్వల్ప గాయాలతో బయటపడిన సంఘటన హైవే 44 పై శనివారం చోటుచేసుకుంది. వివరాలకు వెళితే, కర్నూలు జిల్లా నందికొట్కూర్ నుండి ఒక మహిళ ముగ్గురు వ్యక్తులు హైదరాబాద్ కు హాస్పటల్ వెళ్తున్న క్రమంలో కడుకుంట్ల సమీపంలో గల హైవేపై %ూా 21.జజీ% 22 44 గల కారు అదుపుతప్పి అతివేగంతో డివైడర్ ను ఢీ కొట్టడంతో కారులోంచి ఓంకార్ నాగిరెడ్డి(36) అనే వ్యక్తి ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి సల్ప గాయాలు అయినట్లు చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు కొత్తకోటఎస్సై ఆనంద్ తెలిపారు.

## వర్షాల కోసం రైతుల పూజలు

### కృష్ణా జలాలతో దేవాలయాలకు వెళ్లి అభిషేకాలు చేసిన అన్నదాతలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(ప్రభాత ఉదయం) వర్షాకాలం సీజన్ ఆరంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నా సరైనా వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురువాలని కోరుతూ గద్వాల మండలం జమ్మిచేడు గ్రామ రైతులు శనివారం ఎద్దుల బండ్లపై ఊరేగింపుగా వచ్చి నదీ అగ్రహారంలోని కృష్ణానదిలో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిందెలలో నదీ జలాలను నింపుకొని ఎద్దుల బండ్లపై కృష్ణా జలాలను తీసుకువచ్చి డప్పు చప్పుళ్ల మధ్య దైవ నామస్మరణతో జమ్మిచేడులోని శివాలయంలో స్వామి వారికి కృష్ణాజలాలతో అభిషేకాలు నిర్వహించారు.గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సాంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ స్వామి వారి కృపతో వర్షాలు కురుస్తాయని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.



## త్వరలో దేవరకద్ర నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

దేవరకద్ర, జూలై19(ప్రభాత ఉదయం) మూసాపేట్ మండలం వేముల గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన (కో-జెంట్) ఫార్మా కంపెనీ రెండో యూనిట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ని ఆహ్వానించిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి , ఎస్ జి డి ఫార్మా జనరల్ మేనేజర్ దీపాక్ సూద్ ,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.



సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

### పార్లమెంట్ నియోజకవర్గ రైల్వే సమస్యలపై కేంద్ర మంత్రికి వివరించిన ఎంపీ డా.కడియం కావ్య

### ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి

వరంగల్ జూలై 19, ( ప్రభాత ఉదయం బ్యూరో):తెలంగాణలోని కీలకమైన జంక్షన్ కాజీపేటలో రైల్వే కనెక్టివిటీ సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు కాజీపేట డివిజన్ రైల్వే తయారీ యూనిట్ పనులు వేగవంతం చేయాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. శనివారం కాజీపేట జంక్షన్‌లో రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధికారికంగా కలిశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రయాణికులకు రైల్వే మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు రైల్వే సమస్యలను పరిష్కరించడానికి త్వరిత చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి ఎంపీ సవివరంగా వినతి పత్రం అందజేశారు. ప్రధానంగాకొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు, మల్టీమోడల్ కనెక్టివిటీ ఇనిషియేటివ్ కింద కాజీపేట రైల్వే స్టేషన్ దగ్గర బస్టాండ్ నిర్మాణం పూర్తి



చేయాలని కోరారు. నష్కల్ నుంచి హసన్‌పర్తికి , నష్కల్ నుంచి చింతల్ పల్లికి ప్రత్యామ్నాయ రైల్వే బైపాస్ ప్రతిపాదనలను పునఃపరిశీలించాలని అభ్యర్థించారు. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ ను త్వరగా పూర్తి చేయాలని, భూమి కోల్పోయిన వారికి , స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధిలో ప్రాధాన్యత ఇవ్వాలని రైల్వే మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ హైదరాబాద్ మధ్య పుష్-పుల్ లోకల్ రైలును ప్రారంభించాలని , రైలు నంబర్ 11303/11304 ను పునరుద్ధరించాలని, జనరల్ కోచ్‌లను పెంచాలని, కాజీపేట టౌన్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా కాజీపేటలో అధికారిక స్టాప్‌ను అందించాలని ఎంపీ అభ్యర్థించారు.ఖిలా వరంగల్ లెవల్ క్రాసింగ్ 63%ూా% వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నుంచి రోడ్ ఓవర్ బ్రిడ్జిని 350 మీటర్ల దూరంలో నిర్మించాలని ఆయా ప్రతిపాదనలను పునఃపరిశీలించాలని కోరారు. భూపాలపల్లిలో కొత్త రైల్వే స్టేషన్ వరంగల్, కాజీపేట, జమ్మికుంట లకు అనుసంధానించే రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వినతి పట్ల కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్థానికులంగా స్పందించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.



## మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### మహిళలకు ఎంతో ఉపయోగకరమైన సానిటరీ నాప్కిన్స్ తయారీ పై దృష్టి సారించాలి

### మహిళల అని రంగాల్లో రాణించాలి

వరంగల్ జూలై 19 (ప్రభాత ఉదయం బ్యూరో): మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగితేనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం పరకాల నియోజకవర్గం లోని గీసుకొండ మండలం కొన్నాయి మాపులలో ప్రగతి మండల సమాఖ్య భవనానికి ఎంపీ నిధుల నుంచి పది లక్షల రూపాయలతో నిర్మించనున్న పనులకు వరంగల్ పార్లమెంటు ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే సంగం మండలం కేంద్రంలో శాంతి మండల సమాఖ్య భవనానికి 8 లక్షల ఎంపీ లాడ్ నిధుల ద్వారా నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఏడాది మహిళా సంఘాలకు 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్టు వివరించారు. గత ప్రభుత్వ మహిళ సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తిలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని మైక్రోఎంటప్రైజేషన్, మహిళ శక్తి స్టిచింగ్ సెంటర్స్, ఇవెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు, సోలర్ పవర్‌ప్లాంట్‌లు, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయడం, వడ్డీ లేని రుణాలను మంజూరు చేశామన్నారు. మహిళలు అనుకుంటే సాధించ లేనిది ఏమీ లేదని అన్నారు. దుస్తుల తయారితో పాటు ప్రాధానంగా మహిళలకు ఎంతో ఉపయోగ కరమైన శానిటరీ నాప్కిన్స్ తయారీ పై దృష్టి సారించాలన్నారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదన్నారు. నేటి సమాజంలో ఎంతోమంది స్త్రీలు పారిశ్రామిక, ఆర్థిక, విద్యా వేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామమని వెల్లడించారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా మహిళలకే ఉందన్నారు. గతంలో బ్యాంకులు డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు భయపడేవని, నేడు మంజూరుకు ఆసక్తి చూపుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వంత ఖర్చులతో బోర్ మోటార్‌కు మరమ్మత్తులు

కేటిదొడ్డి: కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం బోరు మోటారు కాలిపోయి తాగునీరు సరఫరా నిలిచిపోయింది. గ్రామానికి తాగునీరు అందించే బోర్ల మోటార్లు చెడిపోవడంతో పాటు రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీళ్లు సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. త్రాగు నీటి కోసం ప్రజలు వ్యవసాయ బోర్ల దగ్గర నుంచి బిందెలతో తాగు నీటిని తెచ్చుకుంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి సమస్య తీసుకెళ్లినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దీంతో మండల నాయకులు వెంకటాపురం గోపి స్పందించి, తక్షణమే స్వంత ఖర్చులు రూ.5,000 వెచ్చించి ఆ బోరు మోటార్ కు మరమ్మతులు చేయించి గ్రామ ప్రజలకు దాహార్తిని తీర్చారు. గ్రామంలో ఏర్పడిన తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించిన మండల నాయకులు గోపికి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నుంచి కోచ్‌ల ఉత్పత్తి

### కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

### రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులపై కేంద్ర పార్టీ సంతృప్తి

### 2026 లో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం

వరంగల్ జూలై 19, ( ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అని ,ప్రధాని మోదీ దాని నెరవేర్చారని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌అన్నారు. శనివారం కాజీపేట లో కేంద్ర ప్రభుత్వం 750 కోట్లతో నిర్మిస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్) ను కేంద్ర రైల్వే శాఖ మంత్రి



అశ్విని వైష్ణవ్ , కేంద్రబొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సందర్శించారు. మెగా కోచ్ ఫ్యాక్టరీ పనులను ఆయన పరిశీలించారు . డిసెంబర్ లో గా నిర్మాణ పనులు పూర్తి అవుతాయన్నారు. 2026లో ఇక్కడినుంచి కోచుల ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నారు. త్వరలో కాజీపేట నుంచి 150 లోకో మోటివ్ లు ఎగుమతి అవుతాయన్నారు .మెట్రో కోచులు ఇక్కడ తయారవుతాయన్నారు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్న విధానాన్ని రైల్వే శాఖ మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. అతి త్వరలో ప్రారంభించడానికి కావలసిన పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733